
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కొండబిట్రగుంటలో ధ్వజారోహణ



**బిట్రగుంట, మార్చి 20 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజైన బుధవారం ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. ధ్వజస్తంభంపై గరుడ చిత్రపటాన్ని అవరోహిస్తూ ముక్కోటి దేవతలకు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ వేద మంత్ర పఠన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు శ్రీవారి, అమ్మవార్ల గర్భగుడులను శుభ్రపరిచి సంప్రోక్షణ నిర్వహించి నూతన వస్త్రాలను బహుకరించారు. అనంతరం శేషవాహనంపై శ్రీస్వామి వారిని, అమ్మవార్లను ఊరేగింపు నిర్వహించారు.

**కొండబిట్రగుంటలో నేడు...** బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం కొండబిట్ర గుం టలో హనుమంత సేవ ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ రాంమాల్యాద్రి, ఇవో రాధాకృష్ణలు తెలిపారు.

## శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వారి ఆంకురారోపణ



**బుచ్చి మార్చి 20 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో కొలువైవున్న శ్రీరుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా అంకురాపణ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్దల నడుమ నిర్వహించారు. ఉభయకర్తలు సూరా శ్రీనివాసులు,సూరా ప్రదీపా వ్యవహారించారు. వేదంత్రోచ్చరణ నడుమ ఆలయ ప్రధానార్చకులు మేళ్ళ చెరువు ఆంజనేయశర్మ నిర్వహించారు. పుట్టమట్టి తీసుకొని వచ్చి నవదాన్యాలు అందులో వుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి వ్యవహారించారు.

## ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో ఓటరు సహాయక కేంద్రాలు ఏర్పాటు



**ముత్తుకూరు,మార్చి20,ప్రభాతవార్త** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం 5కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రదేశంలో ఓటరు సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నా రు.బుధవారం సాయంత్రం ముత్తు కూరులోని ఈదురు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 5కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రదేశంలో ఓటరు సహాయక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఈ కేంద్రాల్లో అధికసంఖ్యలో ఓటర్లు ఉంటారని,వారు ఓటు ఏ పోలింగ్ కేంద్రాల్లో ఉందో తెలుసుకునేందుకు ఈ సహాయక కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ చెప్పారు.అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై దృష్టిసారించామని,వేసివికాలం దృష్ట్యా ఎండ,వడగాలుల నుండి ఓటర్లకు ఇబ్బందులు లేకుండా టెంట్లు ఏర్పాటు చేయడం,తాగునీరు అందుబాటులో ఉంచడం వంటి సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.

## సబ్ స్టేషన్ తనిఖీ చేసిన విద్యుత్ శాఖ డైరెక్టర్ సుబ్బారావు



వెంకటాచలం మార్చి 20,ప్రభాతవార్త: మండల పరిధిలోని కసుమూరు గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ను ఆంధ్రప్రదేవ్ దక్షిణ ప్రాంత డైరెక్ట ర్,టెక్నికల్ ఎస్వీఎస్ సుబ్బారావు తనిఖీ చేశారు.లోడు పెడర్ కెపాసిటీ,చార్జెస్ ఎంత లోడ్ వస్తుంది ఇండస్ట్రియల్ కి ఏ విధంగా సప్లై చేస్తున్నారు అనే వివరాలు విద్యుత్ శాఖ అధికారుల వద్ద నుంచి ఆరా తీశాడు. పలు రికార్డును పరిశీలించారు.ఆయన వెంట అసిస్టెంట్ ఇంజనీర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ గెలుపు ఒకటే లక్ష్యం: వేమిరెడి ప్రభాకర్‌రెడ్డి



కొడవలూరు మార్చి20 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ గెలుపు ఒక్కటే నా లక్ష్యం అని వేమిరెడ్డి ప్రభకర్‌రెడ్డి అన్నారు. కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని పిఎస్ఆర్ కళ్యాణ మండపం నందు బుధవారం మాజీ కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి కోవూరు నియోజకవర్గం నాయకులతో, కార్యకర్తలతో, నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశమును నిర్వహించారు. ఈ కార్యక్రమాని జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గం, టీడీపీ శాసనసభ్యుల అభ్యర్థినిగా వేమిరెడ్డి ప్రశంతిరెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కర్యరద్శి బీదా రవిచంద్ర మాట్లాడతూ కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఉన్న అపోహలు వీడాలని అన్నారు. పార్టీ బలోపేతం కొరకు, పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయంకు పోలంరెడి శ్రీనివాసులురెడ్డి, దినేష్‌రెడ్డి కట్టుబడి ఉన్నారు అని తెలిపారు. దీని వలన నాయకులకు, కార్యకర్తలకు ఎటువంటి అన్యాయం జరగదని తెలిపారు. కోవూరు ఎమ్మెల్యే అభ్యర్ధిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పార్టమెంట్ అభ్యర్ధిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకరించాలిని కోరారు.

అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో నాయకులకు, కార్యకర్తలకు ఏమైనా అపోహలు ఉంటే పట్టిచుకోవద్దన్నారు. మీ సమస్యలకు ఎల్లప్పుడు, మా ఇంటి ద్యారాలు తీసి ఉంటాయని తెలిపారు. అడగకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుంటాం, మాకు సహకరిస్తున్నా మీకు ఎంత చేస్తాం. ఒక్కసారి అలోచించాలని కోరారు. ప్రత్యేక ఎన్నికలు చేస్తూండడం మొట్టమొదటిసారి, కాబట్టి నాయకులు, కార్యకర్తలు సహకరించి కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయ్యాలని కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో, నాకు కోవూరు ఎమ్మెల్యే అభ్యర్ధిగా సీటు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులు సమస్యలు విని మనసు చాలా భాదపడిందని పేర్కోన్నారు. పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, దినేష్‌రెడ్డి కంటే ఎక్కువగా నాయకులను, కార్యకర్తలను చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ బుదాటి రాధయ్య, నియోజకవర్గం మండల అధ్యక్షులు, నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# టిడిపి కార్యకర్త జోలికి వచ్చిన వారి అందరి లెక్క తేలుస్తా!



**దుత్తలూరుమార్చి20,ప్రభాతవార్త** గత ఐదు సంవత్సరాల కాలంలో తెలుగుదేశం కార్యకర్తల జోలికి వచ్చిన వారి లెక్క తెలుస్తామని ఉదయగిరి టిడిపి, జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్‌పేర్కొన్నారు.దుత్తలూరు మండలకేంద్రంలో బుధవారం టిడిపి నాయకులు,కార్యకర్తలు,జనసైనికులు బిజెపి నాయకలతో ఆత్మీయ సమావేశం,పరిచయ కార్యక్రమం మండల కన్వీనర్ పివి వెంకటరత్నం అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్ధి కాకర్ల సురేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఐపిసి సెక్షన్లు తెలిసే విధంగా అక్రమ కేసులు బనాయించారని అంతకుమించి వారి హయాంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.1983నుండి పార్టీ కోసం నిరంతరం శ్రమించిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆశీర్వదించాలని కోరారు.వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఏమి మాట్లాడుతున్నాడో ఆయనకు అర్థం కావడంలేదని, నేనేంటో నా సేవల ద్వారా ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు పరిచయమయ్యా నన్నారు.ఉదయగిరి గడ్డపై గెలిసిన ఎమ్మెల్యేలు అందరూ టిడిపి పార్టీలోనే ఉన్నారని,వారందరి సహకారంతో నాయకుల,కార్యకర్తల అండతో ఉదయగిరి గడ్డపై తెలుగుదేశం జెండా రెపరెపలాడించడం ఖాయమని ఇందులో ఎవరికి సందేహం వద్దన్నారు.అత్యధిక మెజారిటీ సాధించి నారా చంద్రబాబునాయుడికి కానుక ఇద్దామన్నారు.ముందుగా మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాట్లాడుతూ ఆణిముత్యం లాంటి కాకర్ల సురేష్ మన మెట్ట ప్రాంతానికి రావడం మన అదృష్టమన్నారు.గతంలో ముప్పవరపు వెంకయ్య నాయుడు ఇదే ప్రాంతం నుండి గెలిచి జాతీయస్థాయికి ఎదిగాడని అదేవిధంగా కాకర్ల సురేష్ ఎదగాలని ఆ కాంక్షించారు.అనంతరం దుత్తలూరు టిడిపి నాయకత్వం కాకర్ల సురేష్‌ని మాజీ ఎమ్మెల్యే కంభం విజ యరామిరెడ్డిని గజమాలతో సన్మానించారు.మండల నాయకులు గ్రామనాయకులు వరుసగా పరిచయ కార్యక్రమాన్ని చేసుకుని కాకర్ల సురేష్‌ను శాలువా, పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి బొబ్బూరి వెంగళరావు,కాకర్ల సునీల్,కాకర్ల వెంకట్,మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్ర బాబు,మాజీ జడ్పీటీసీ సభ్యులు చేదర్ల మల్లికార్జున,పాములపాటి సుబ్బరాయుడు,మాజీ కన్వీనర్ వేలూరి హనుమంతునాయుడు,లెక్కల తిరుపాలు రెడ్డి,ప్రధానకార్యదర్శి రత్తయ్య,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి కొండలరావు,కాకర్ల మధు, చలపతి,హాజరత్తయ్య,పాములపాటి మహేష్, వెంగలరెడ్డి,చిన్నపరెడ్డి కృష్ణయ్య ,గురవయ్య,వెంకటేశ్వర్లు, బి. పుల్లయ్య,మాదాల శ్రీనివాసులు,పూర్ణ చంద్రరావు,యారంరెడ్డి కొండారెడ్డి,మాలకొం డారెడ్డి, చెంచురెడ్డి,భాస్కర్‌రెడ్డి,శ్రీనివాసులు,బోయపాటి వెంకటరత్నం,రమణయ్య, యనమల రత్తయ్య ,జనసైనికులు,టిడిపి నాయకులు,కార్యకర్త లు,క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## కేవీ రత్నం పార్ధీవదేహానికి నివాళులు అర్పించిన విజయసాయిరెడ్డి



**నెల్లూరు,మార్చి20 ప్రభాతవార్త-విద్య** ప్రముఖ విద్యావేత్త, రత్నం విద్యాసంస్థల అధినేత కేవి రత్నం బుదశారం ఆకస్మికంగా మృతి చెందారు.ఈ సందర్భంగా వైకాపా పార్లమెంట్ ఎంపీ అభ్యర్ధి వి.విజయసాయిరెడ్డి , వైకాపా జిల్లా అధ్యక్షులు, తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్సీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, విజయాడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులు ఆయన పార్ధీవదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేవీ రత్నం కుమారులు డాక్టర్ కృష్ణకిషోర్, వేణులను విజయసాయిరెడ్డి ఓదారి వారి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతు చిన్న కుగ్రామంలో జన్మించిన రత్నం మాస్టారు అంచలంచలుగా ఎదిగి రత్నం విద్యా సంస్థలను రాష్ట్ర వ్యాప్తం చేశారన్నారు. ప్రత్యక్ష్యంగా వందలమందికి, పరోక్షంగా వేలమందికి ఉపాది కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. విద్యారంగంలో ఆయన లేనిలోటు తీరనిదని, వారి కుటుంబానికి భగవంతుడు ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ దంపతులు, కార్పోరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి, వైకాపా నగర అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, ఏఎంసి చైర్మన్ కోటేశ్వర్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్స్ అశోక్ కుమార్, జెడ్పీటీసి సభ్యులు మల్లు సుధాకర్‌రెడ్డి, దారా వంశీ, వేలూరు శివ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం గోడౌన్ తనిఖీ చేసిన-కలెక్టర్



నెల్లూరు,మార్చి 20,ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మద్యం గోడౌన్,తయారీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరి నారాయణన్‌తనిఖీ చేశారు.బుధవారం నెల్లూరు రూరల్ మండల పరిధిలోని దేవరపాలెం వద్ద గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మద్యం గోడౌన్ ను కలెక్టర్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా గోడౌన్ లోని రొజువారీ మద్యం ఓపెనింగ్,క్లోజింగ్ స్టాక్ వివరాలను ఎక్సైజ్ సూపరింటెండెంట్,డిపో మేనేజర్ నాగ మల్లేశ్వర రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.వాహనాల రాకపోకల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు.గోడౌన్ లో మద్యం నిల్వలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాక్ తరిలింపు,నిల్వ చేయడంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అనంతరం కలెక్టర్ సర్వేపల్లి లోని ఎస్ ఎన్ జే డిస్టిలరి మద్యం తయారీ కేంద్రాన్ని పరిశీలించి,పలు రికార్డులను తనిఖీ చేశారు.కలెక్టర్ వెంట ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగ మల్లేశర్వ రెడ్డి,సిఐలు శీను బాబు,రేఖ,గౌరీ,ఎస్సై పివి శేషయ్య,అసిస్టెంట్ మేనేజర్ విజయ్ కుమార్, సూపర్వైజర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావేత్త "కేవీ రత్నం" కన్నుమూత

### రత్నం పార్ధీవదేహానికి నివాళులు అర్పించిన ప్రముఖులు



**నెల్లూరు,మార్చి20 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు,తిరుపతి,చిత్తూరు జిల్లాలో ఎంతో ప్రసిద్ది కలిగిన రత్నం విద్యా సంస్థల అధినేత కేవి రత్నం(79) బుధవారం కన్నుమూశారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యకారణాలతో బాధపడుతున్న ఆయన బుదవారం మృతి చెందారు. 1943 మే23న చలప నాయుడుపల్లి అనే కుగ్రామంలో జన్మించిన ఆయన అంచలంచలుగా ఎదిగి నెలూరు నగరంలోని విఆర్ కళాశాలలో అద్యాపకులుగా పనిచేశారు. అనంతరం జయంతి ట్యూటోరియల్‌నుప్రారంభించిచారు. అప్పటి నుండి రత్నం విద్యాసంస్థలను ఏర్పాటుచేసి మూడు జిల్లాల్లో విస్తరించారు. ప్రస్తుతం ఆయా విద్యా సంస్థల్లో వందలమంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తుండగా వేలమంది విద్యార్ధులు అభ్యశిస్తున్నారు. కాగా రత్నం మాస్టార్ మృతి పట్ల పలువురువారి విచారాన్ని వ్యక్తంచేశారు. మరి కొందరు ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో వైకాపా నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయ సాయిరెడ్డి, నెల్లూరూరల ఎమ్మెల్యే ఆదాలప్రభాకర్‌రెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షులు, తూరు ్పరాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, విజయాడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, తెలుగు దేశం పార ్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు తెలుగుదేశం అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కార్పోరేషన్ మేయర్ స్రవంతి దంపతులు, జెడ్పీ చెర్మన్ ఆనం అరుణమ్మ దంపతులు, శ్రీసిటీ ఎండీ రవీంద్రారెడ్డి, కోటంరెడ్డిబ్రదర్స్ తదితరులు ఉన్నారు.


అంతిమయాత్ర



విద్యావేత్త, విద్యాదాత, సేవాతత్పరులు,
వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థుల
భవితను తీర్చిదిద్దిన గురువర్యులు

శ్రీ కె.వి.రత్నం గారు

మార్చి 20వ తేది బుధవారం మధ్యాహ్నం గం.2.15 ని॥లకు స్వర్గస్తులైనారు.

వారి పార్థివదేహం మార్చి 21వ తేది గురువారం మ॥ 2.00 గం.ల వరకు హరనాధపురం, 5వ వీధి (అపోలో రోడ్ ఎదురుగా) శ్రీకృష్ణ అవెన్యూలోని మా స్వగృహము నందు సందర్శనార్థం ఉంచబడును.

వారి అంతిమయాత్ర మార్చి 21వ తేది గురువారం సా॥ 3 గంటలకు బయలుదేరి సా॥ 4 గంటలకు పిడతాపోలూరులోని రత్నం విద్యాసంస్థల ప్రాంగణం చేరుకుంటుంది. అదే ప్రాంగణంలో వారి అంత్యక్రియలు నిర్వహించబడును. కావున తెలియజేయడమైనది.

ఇట్లు :
కుటుంబ సభ్యులు

## అబ్బిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



**సీతారామపురం మార్చి 20 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని పోలంగారిపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు కనపర్తి అబ్బిరెడ్డిఆయన సతీమణి కొండమ్మ మృతి చెందగా బుధవారం ఉదయం అబ్బిరెడ్డి ఇంటివద్ద కొండమ్మ మృతదేహానికిఉదయగిరి నియోజకర్గ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, సీతారామపురం మాజీ జడ్‌పిటిసిదుగ్గిరెడ్డి శివారెడ్డి ,రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పిసి అల్లూరు రాజు నివాళులర్పించారు. అనంతరం అబ్బిరెడ్డిని ఓదార్చి ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈకార్యక్రమంలో గండిపాళెం మాజీ ఎంపిటిసి పాముల రమణమ్మ,దివాకర్‌రెడ్డి, నియోజకర్గ వైసిపి యువజన విభాగ ప్రధానకార్యదర్శి కల్లూరు రాజారెడ్డి,మాజీ సర్పంచ్ రేనాటి సుధాకర్‌నాయుడు,బేరి .బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని సత్కరించిన దామిశెట్టి కుటుంబం



**కావలి, మార్చి 20 ప్రభాతవార్త :** వైసిపి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దామిశెట్టి సుధీర్‌నాయుడు, ఆయన తండ్రి దామిశెట్టి శ్రీనివాసులనాయుడు తదితరులు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. బుధవారం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లారు. పదవి కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యేని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు జంపాని రాఘవులు, పందిటి కామరాజు,పరుసు మాల్యాద్రి, దామిశెట్టి వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల నిర్వహణకు భారీ బందోబస్తు



**బిట్రగుంట, మార్చి 20 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణకు భారీ బందోబస్తు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. బ్రహ్మోత్సవాలలో చేపట్టాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ రద్దీ క్రమబద్దీకరణపై ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ, తహశీల్దార్ సింగంశెట్టి వెంకటరత్నంతో కలిసి పరిశీలించారు. దేవస్థానంలో క్యూలైన్ల రద్దీకి ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో డిఎస్పీ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు సంబంధించి కొండబిట్రగుంటలో తాత్కాలిక పోలీస్ ఔట్‌పోస్టును ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుంచి 400 మంది ప్రత్యేక సిబ్బంది శాంతిభద్రతలకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు తమ వాహనాలను కొండపైకి అనుమతించబోమని చెప్పారు. టు వీలర్స్, ఫోర్ వీలర్స్, ఆర్టీసి బస్సులు వాటికి కేటాయించిన పార్కింగ్‌లోనే నిలుపుదల చేయాలన్నారు. దేవాదాయ శాఖ, ఇతర శాఖల అధికారుల వాహనాలకు ప్రత్యేక పాసుల ద్వారా అనుమతించడం జరుగుతుందని దీనికి అందరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంట బిట్రగుంట ఎస్ఐ భోజ్యా పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విఆర్‌ఓ, వాలంటర్‌పై వేటు

**చేజర్ల మార్చి 20 ప్రభాతవార్త :** చేజర్ల మండలం పాడేరు గ్రామంలో సోమవారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి నిర్వహించినవిజయిభవ యాత్రలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విఆర్‌ఓ, ఇద్దరు వాలింటర్లపై వేటు పడింది. వీరిపైచట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు ఆత్మకూరు నియోజకవర్గం ఆర్‌డిఓ రిటర్నింగ్ అధికారిణి మధులత ఉత్తర్వులు జారిచేసింది.పాడేరు గ్రామానికి చెందిన రెవిన్యూ అధికారి కెవిఎస్ .ప్రసాద్‌తో పాటు వాలింటర్లు వంశీ,పవన్‌ప్రచారంలో పాల్గొన్నారు.ఈ విషయంపై కొందరు పోటోలు తీసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పిర్యాదు చేయడంతోవిచారించి ఎన్నికల నిబంధలు ఉల్లఘించిన వారిపై చర్య తీసుకున్నట్లు మదు లత తెలిపారు.

## సమాజంలో మహిళలకు సముచితస్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీ



**కందుకూరు,మార్చి20,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మహిళలందరికీ సముచిత స్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని ఇంటూరి సౌజన్య పేర్కొన్నారు.కందుకూరు పట్టణంలోని 21వ వార్డుపరిధిలోని పడమటి మంగలిపాలెంలో ఆమె ఇంటూరి నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికితిరిగి తెలుగుదేశం హయాంలో మహిళలకు ఇచ్చిన విలువ,ప్రాధాన్యత,సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఏ విధంగా పథకాలు అందించాలి అనే అంశాలపై ఆమె విస్తృతప్రచారం చేశారు.పట్టణంలో వీధివీధి తిరుగుతూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు,మహిళా నాయకురాళ్ల అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి చేరికలన్నీ అల్లావుద్దీన్ అద్భుతదీపం చేరికలే-పాల కీర్తి రవి

**నెల్లూరు రూరల్ ప్రభాతవార్త,మార్చి 20:** నియోజకవర్గం శ్రీధర్ రెడ్డి అల్లావుద్దీన్ అద్భుతదీపం చూపిస్తున్నాడంటూ వైయస్సార్సీపి ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడలు పాలకుర్తి రవి ఎద్దేవాచేశారు.సౌత్ మెపూరు గ్రామపంచాయతీ శ్రీరామ్ నగర్ గిరిజన కాలనీలో అయన పర్యటించారు.రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి,ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డివిజయానికి నేను సైతం అంటూ ఆయన ప్రచారం సాగించారు.ఈ సందర్బంగా కాలనీలోని వాసులకు ప్రభుత్వం ద్వారా ఇన్ని సంక్షేమ పథకాలు ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో వివరించారు.అమ్మఒడి,జగనన్న ఆఁసరా తదితర కార్యక్రమాల వల్ల లబ్ది పొందామన్నారు,ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తమకు సిమెంట్ రోడ్లు,డ్రైన్లు,కేటాయించారని తెలిపారు.అటువంటి వ్యక్తిని అత్యంత మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రతి గిరిజన కాలనీలో తమ ప్రచారం సాగుతుందని,రానున్న ఎన్నికలలో ఆదాల ప్రభాకర్ రెడ్డి,విజయసాయి రెడ్డి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం సాగించారు.ఈ కార్యక్రమంలో నాగేంద్ర,వెంకటేష్,మేకల పెంచలయ్య,స్వర్ణ జీవన్ ప్రసాద్,కామాక్షమ్మ రోజా రాణి,ఉషారాణి,అరవమని,ఉష,పైలు,తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటి బిడ్డగా మా నాన్నాను గెలిపించండి

**నెల్లూరు రూరల్ ప్రభాతవార్త,మార్చి 20:** మీ ఇంటి బిడ్డగా మీలో ఒకటిగా మీకు తోడుగా నిలిచే మా నాన్నను గెలిపించండి అంటూ ఇంటింటికి వెళ్లా కోటంరెడ్డి కుమార్తెలు హైందవి,వైష్ణవి ఒకవైపు అయన సతీమణి ఒకవైపు ఆయన సతీమణి ఒకవైపు జోరుగా ప్రచారం సాగుతుంది.నియోజకవర్గంలోని అమంచిర్ల గ్రామంలో కోటంరెడ్డి కుటుంబం రెండో విడత ప్రచారం జోరుగా కూడా సాగిస్తున్నారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి చంద్రబాబు నాయుడిని సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని భావితరాల భవిష్యత్తు కోసం బాబు మళ్లీ సీఎం కావాలి అంటూ పిలుపునిచ్చారు,నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలు తీర్చే అందరివాడు మా నాన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ప్రజా సేవలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొందిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీగా అత్యంత మెజార్టీతో గెలిపించి జిల్లాలో తెలుగుదేశం జెండా ఎగరాలని పిలుపునిచ్చారు.

## కాకర్ల విజయానికి వీరసైనికుల్లా పనిచేస్తాం



**వింజమూరు,మార్చి20,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ విజయానికి నియోజకవర్గ జనసేన నాయకులు, అభిమానులు , కార్యకర్తలు వీరసైనికుల్లా పనిచేస్తారని జిల్లా జనసేన కార్యదర్శి ఆలూరి రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం కాకర్ల పార్టీ కార్యాలయంలో కాకర్ల సురేష్‌ను ఉదయగిరి నియోజకవర్గ ముఖ్య నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అభ్యర్థి ఏ బాధ్యతలను అప్పగించినా నిబద్ధతతో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన , బిజెపి పార్టీ నేతలు వ్యక్తిగత విషయాలను పక్కనపెట్టి కాకర్ల విజయానికి సంపూర్ణ సహకారాలు అందిస్తారన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందన్నారు. జనసేన నాయకులు బండారు సత్యనారాయణ, యువ నాయకులు వెలుగోటి సురేష్, ఇమ్రాన్, సీతారామపురం జన సేన మండల అధ్యక్షుడు పాలిశెట్టి శ్రీనివాసులు, ఉదయగిరి మండల అధ్యక్షులు సురేంద్రరెడ్డి, కలిగిరి నాయకులు పసుపులేటి తిరుపతయ్య, నీలి ఓబయ్య, కొండపల్లి రమేష్, గంధవరపు మహేష్, కృష్ణ, పాపిశెట్టి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల సమగ్ర అభివృద్ధి



**వింజమూరు,మార్చి20,ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు పందిటి అంబేద్కర్ మాదిగ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఊటుకూరు పంచాయతిపరిధిలోని తక్కెళ్ళపాడులో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి గ్రామస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ మాదిగ హాజరై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పోరాటంతో ఎస్సీ వర్గీకరణ సాధించి జాతి బిడ్డల భవిష్యత్తుకు పూలబాటలు వేస్తారన్నారు.అ ందులో భాగంగానే జిల్లాలోని ప్రతి మండలంలో గ్రామస్థాయిలో ఉద్యమాన్ని బలోపేతం చేయాలనే సంకల్పంతో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచినవారికే మాదిగ సామాజిక వర్గం తోడుండాలని మందకృష్ణ ఆదేశించారన్నారు. మాదిగల ఆత్మగౌరవాన్ని వెలుగెత్తి చాటాలన్నారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా అంకి యాకోబ్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి ప్రసన్న, ఉపాధ్యక్షులుగా అంకి వెంగబాబు, నితీష్, ప్రచార కార్యదర్శిగా అమ్మనబ్రోలు చరణ్, మహాజన సోషలిస్ట్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా గవ్వల శీను, గ్రామ ప్రధాన కార్యదర్శిగా అంకి గురవయ్య ,ఉపాధ్యక్షులుగా అంకి చినశామ్యూల్ లను ఎంపిక చేశారు. ఈకార్యక్రమంలో వెంకటేష్, బాలరాజు, తిరుపాలు, రామయ్య, ఇజ్రాయిల్, కిషోర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కండలేరు జలాశయాన్ని పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్

**కండలేరుడ్యాం(రాపూరు),మార్చి20ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయాన్ని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వి. సంజనా సింహ్ బుదవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె కండలేరు మట్టికట్టను పరిశీలించి జలాశయం యెక్క విశిష్టతను,స్టోరేజ్ కెపాసిటి, జలాశయంకింద సాగుబడిలో వున్న భూముల వివరాలు, ప్రస్తుతం వున్న నిటినిల్వ తదితర వివరాలను అధికారులను అడిగితెలసుకున్నారు. అసిస్టెంట్ కలెక్టర్‌కు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు జలాశాయానికి సంబంధించిన అన్ని వివరాలనుక్షుణ్ణంగా వివరించారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంట తెలుగుగంగ ఎస్ఇ యం.వి రమణా రెడ్డి, ఇఇలు పి. విజయకుమార్ రెడ్డి, య.విజయరామి రెడ్డి, డిప్యూటీ డిఇ పి. నాగేశ్వర రావు, ఎఇ తిరుమలయ్య తదితరులున్నారు.

## గిరిలో విజయం మనదే

**వింజమూరు,మార్చి20,ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ విజయం సాధించనుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొబ్బూరి వెంగళరావ్, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి కొండలరావ్‌లు పేర్కొన్నారు. బుధవారం వింజమూరులోని కాకర్ల కార్యాలయంలో నందమూరి బాలకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ సింబల్ సైకిల్ గుర్తు కలిగిన 2వేల కీ చైన్లు కాకర్ల సురేష్‌కు అందజేశారు. ఈసందర్భంగా వెంగళరావ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు చరమ గీతం పాడేందుకు ప్రజలకు ఎప్పుడెప్పుడా అని ఎదు రు చూస్తున్నారన్నారు. గతమెన్నడూ లేని విధంగా ఉదయగిరి నియోజకవర్గం లో కాకర్ల సురేష్ అత్యధిక మోజార్టీతో విజయం సాధించనున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మనోజ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ ప్రొవైడర్ల వివరాలు నమోదు తప్పనిసరి

**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం :** ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో హెల్త్ ప్రొవైడర్ల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య అన్నాడు. బుధవారం జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల క్లినిక్స్, ల్యాబ్స్, స్కానింగు సెంటర్స్, ఆప్తాల్మిక్, డెంటల్ క్లినిక్స్, ఫిజయోథెరపీ సెంటర్లు మొదలగు కేంద్రాల్లో అందించే సేవలు వైద్యులు, స్టాఫ్‌నర్సులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో భాగంగా నమోదు తప్పనిసరన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించాడు. వివరాలను హెచ్‌టీటీపిఎస్ హెచ్‌పిఆర్‌ఐడి.ఏబిడిఎం.జీవోవి.ఇన్. అనే వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా, వ్యక్తిగత స్టాఫ్ వివరాలు నమోదు చేసుకోవాలని డీఎంహెచ్‌ఓ తెలిపాడు.

## కనకపట్నంగా చెప్పుకుంటున్న కావలిలో కటిక అభాగ్యులెందుకున్నారు



**కావలి, మార్చి 20 ప్రభాతవార్త :** కనకపట్నంగా చెప్పుకుంటున్న కావలిలో కటిక అభాగ్యులు ఎందుకు వున్నారో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాలని జై భారత్ నేషనల్ పార్టీ కావలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ముప్పసాని నరేంద్ర డిమాండ్ చేశారు. కావలి నియోజకవర్గంలోని సుడిగాలి పర్యటన చేసిన అసెంబ్లీ అభ్యర్థి నరేంద్ర బుధవారం పట్టణంలోని 18,23 వార్డులలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. జై భారత్ పార్టీ ప్రజా మేనిఫెస్టోను అందజేసి అవగాహన కల్పిస్తున్నారు. జేడీ లక్ష్మీనారాయణ సారథ్యంలో రూపొందించిన ఈ పార్టీ అవినీతి రహిత సమాజం కోసం పాటుపడుతుందన్నారు. అప్పు, అవినీతి, డ్రగ్స్, రౌడీయిజం, పర్యావరణం విధ్వంసం లేని ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే జేడీ సంకల్పమన్నారు. ప్రతి నియోజకవర్గం ఒక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దు తామన్నారు. ఓటు వేసి గెలిపిస్తే ఉచిత విద్యుత్‌ను అందిస్తామన్నారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధిని గాలికొదిలేశారని, అన్ని ప్రాంతాలలో, పట్టణంలో సమస్యలు తిష్టవేశాయన్నారు. జై భారత్‌కు ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట తెలంగాణా యువజన అధ్యక్షుడు సిద్దు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమపథాలే వైసిపికి శ్రీరామరక్ష



**కలువాయి మార్చి 20 ప్రభాతవార్త :** రాబోవు స్థానిక ఎన్నికలలో వైఎస్ఆర్ సిపి పార్టీని ఆదరించి మరోసారి అవకాశం కల్పించాలని జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపథకాలే పార్టీకి శ్రీరామరక్షఅని కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌క ుమార్‌ర ఒడ్డి తెలిపారు. బుధవారం ఇంటింటికి ప్రచారం కార్యక్ర మాన్ని పార్టీ శ్రేణులతో కలిపి మండలంలోని కేశి గోపవరం నుండి ప్రారంభి ంచారు. ఈ సందర్బంగా పార్టీ కరపత్రాల నుప్రజలకు అందజేశారు. వెంకటగిరి నియోజకవర్గ అభ్యర్థి నేదరుమల్లి రాంకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో ముందుగా కలువాయి గ్రామదే వత శ్రీకలువాయమ్మ దేవస్దానం నందు పూజలు నిర్వహించి ఈకార్య క్రమాన్ని ప్రారంభించారు.పార్టీ మండల కన్వీనర్ మాచిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి,వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, సర్పం చ్ జి .ఓబులమ్మ,ఉపసర్పంచ్ వెంకటరత్నారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మహీంద్రాషోరూం నూతనబాడీషాప్ ప్రారంభం



**నెల్లూరు,మార్చి20 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక అయ్యప్పగుడి సెంటర్‌లోని మహీంద్రా షోరూం(బాలాజీ ఏజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్) వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేదుకు నూతన బాడీషాప్‌ను ప్రారంభించారు. బుధవారం నగరంలోనిస్థానిక అయ్యప్పగుడి సెంటర్ ఫ్లైఓవర్‌దగ్గర జరిగిన ఈ ప్రారంబోత్సవ కార్యక్రమంలో మహీంద్రా సంస్థ ఆర్‌సిసిఎం సి.వినయ్‌కుమార్,సిసిఎం ఇర్ఫాన్, మేనేజింగ్ పాట్నర్స్ అనుమకొండ రవీంద్రనాథ్,అనుకమకొండ నరేంద్రనాద్‌లు పాల్గొని రిబ్బన్‌కట్‌చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మారుతున్న కాలానికి అనుగుణంగా వాహనాలు నూతన సాంకేతికతతో రూపొందుతున్నాయని, ఆయా వాహనాలకు ఉత్తమమైన, వేగవంతమైన సర్వీసును అందించేందుకు తాముకూడా బాడీ షాప్‌ను అప్‌గ్రేడ్ చేయటం జరిగిందన్నారు. నూతన, అత్యాధునిక హైడ్రాలిక్ పనిముట్లతో ఈ బాడీ షాపును ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. జిల్లాలోని వినియోగదారులు అందరూ తమను ఆదరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సర్వీస్ డిజిఎం అబ్దుల్ అజీజ్, సేల్స్ డిజిఎం ఎస్.విశ్వనాద్, బాడీషాప్ మేనేజర్ విఎస్ఎన్ రాజు, ఆడిటర్ వడ్లమూడి మునివెంకట సతీష్, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్ లు,ఎండీయూ ఆపరేటర్ పై వేటు

**వరికుంటపాడు,మార్చి 20,ప్రభాతవార్త :** గత రెండు రోజుల క్రితం జరిగిన వైకాపా అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్న మండలంలోని టి.కొండారెడ్డిపల్లి ,నార్తు కొండాయపాళెం,పెద్దిరెడ్డిపల్లి గ్రామాల ఉపాధి హామి క్షేత్ర సహాయకులు,ఓ ఎండీయూ అపరేటర్ పై బుధవారం వేటు పడింది.క్షేత్రసహాయకులు వై.చెంచురెడ్డి,సీహెచ్ భాస్కర్,ఏ.సిసింద్రి ,ఎండీయూ అపరేటర్ ఎం.నరసింహారావులను విధుల నుండి తొలగిస్తున్నట్లు సంబందిత కార్యాలయాలకు ఉత్తర్వులు అందాయి.ఎన్నికల నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పోలీస్‌స్టేషన్ లో కేసును కూడా నమోదు చేశారు.ఇలా మండలంలో ఒకే సారి ఇంత మంది పై వేటుపడడంతో ప్రభుత్వ శాఖల్లో పని చేసే వారు జాగ్రత్తలు వహిస్తున్నారు.

## విద్యా రంగానికి తీరని లోటు రత్నం మృతి

**నెల్లూరు,మార్చి20 ప్రభాతవార్త-విద్య :** రత్నం విద్యా సంస్థల అధినేత కేవి రత్నం మృతి బాధాకరమని, ఆయన మృతితో గొప్ప విద్యావేత్తను కోల్పోయామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపాడు. విద్యారంగంలో తనదైన శైలిలో చెరగరాని ముద్ర వేశాడన్నాడు. ఎందరో విద్యార్థులను గొప్పవాళ్ళుగా తీర్చిదిద్దిన ఘనుడని కొనియాడాడు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ, ఆ భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నానని బీద ఆ ప్రకటనలో పేర్కొన్నాడు.

## నారాయణ గెలుపుకి కృషి చేస్తాం

**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నారాయణ గెలుపుకు కృషి చేస్తామని మలిశెట్టి వెంకటేష్, సుంకర హేమలతలు తెలిపారు. బుధవారం నగరంలోని గోమతినగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో, నారాయణ సమక్షంలో రిటైర్డ్ జడ్జి మలిశెట్టి 2019లో జనసేన పార్టీ నుంచి సర్వేపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేశారు. వారు ఆ పార్టీలకు రాజీనామా చేసి టీడీపీలో చేరారు. నారాయణ వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు. రానున్న ఎన్నికల్లో నారాయణ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టంచేశారు.

## ప్రమాదాలకు గురైన గుడ్లూరు వాసులను పరామర్శించిన బుర్రా మధుసూధన్‌యాదవ్



**కందుకూరు,మార్చి20,ప్రభాతవార్త :** కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలానికి చెందిన చెమిడితపాడు,పోట్లూరు గ్రామాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు పలు రోడ్డు ప్రమాదాలకు గురైయ్యారు.సమాచారం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తక్షణమే స్పందించి హుటాహుటిన వారి స్వస్థలాలకు వెళ్లి పరామర్శించారు.ఆపదలో అండగా ఉంటానని భరోసా కల్పించారు,వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా నాకు చేతనైనంత సహాయం అందిస్తానని అన్నారు.ముందుగా పోట్లూరు గ్రామం ఎస్టీ కాలనీకి చెందిన పోట్లూరు ముసలయ్య బైకు ప్రమాదంలో మరణించారు.ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అదే గ్రామానికి చెందిన కాపులూరి చిన్నకొండయ్య ఆటో ప్రమాదంలో గాయపడి ఇంటి దగ్గర మంచానికి పరిమితమైనవారిని పరామర్శించి మనోధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మండల గ్రామవైసీపీ నాయకులు,కార్యకర్తలు,పెద్దఎత్తున హాజరైయ్యారు.

## తుమ్మలపెంట పంచాయతీలో వైసిపిలో చేరిన టిడిపి యువత



**కావలి, మార్చి 20 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీలోని టిడిపి యువకులు వైసిపిలో చేరడం ఎంతో ఆనందంగా వుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే నివాసానికి వారు తరలివెళ్లి వైసిపిలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువలు కప్పి ఆహ్వానించారు. జగనన్న సంక్షేమ పథకాలు, ప్రతాపన్న మంచితనం, అభివృద్ధి చూసి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మత్స్యకారులకు ఎనలేని రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీ వైసిపి అని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతాపన్న గెలుపు కోసం అహర్నిశలు పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిసి నేతలు పందిటి కామరాజు, చందురెడ్డి, జివి, చేవూరు కిరణ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా



**కలువాయి మార్చి 20 ప్రభాతవార్త :** నన్ను నమ్మి నా వెంట నడిచినవారికి ఎల్లవే ళలా అందుబాటులో ఉంటాన ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రదాన కార్య దర్శి డాక్టర్ బు లిగల మస్తాన్ యాదవ్ తెలిపా రుం. బుద వారం కలువాయి లో కార్యక ర్తలతో మస్తాన్ యాదవ్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన అనుచరులు ఆత్మీయులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతు రా జకీయ భవిష్యత్తుపై పూర్తి కార్యచరణను త్వరలో తెలియపరుస్తానని అధిష్టానం పిలుపు అనంతరం తన అనుచర వర్గం అభిష్టం మేరకు ముందడుగు వేస్తానని మస్తాన్‌యాదవ్ అన్నారు.తెలుగుదేశం పార్టీ కోసం అలుపెరగని ప్రయాణం చేశానని ఈక్రమంలో ఇప్పటి వరకు కూడా అధిష్టానం గుర్తిస్తుందనే నమ్మకంతో ఉన్నట్లు ఆయన తెలిపారు. పార్టీ కోసం కష్టపడే వారిని పైగా బిసి సామాజిక వర్గానికి ప్రధానంగా తెలుగుదేశం పార్టీ గుర్తింపుకు నాంది పలుకుతుందని ఆయన గుర్తు చేశారు. వెంకటగిరి నియోజకర్గ ప్రజానికి ఏమి కావాలో నావంతు ఎంత మేరకు సేవ చేయాలనే దృడమైన సంకల్పంతోనే ఈ రాజకీయ జీవితంలోకి వచ్చినన్ను తక్కువ సమయంలోనే ప్రజలు అభిమానించి ఆదరిస్తారని ఉహకందని ఆత్మీయతను ప్రజలద్వారా సంపాదించుకోవడం జరిగిందని తెలిపారు.దీంతోపాటు పార్టీ చేసిన పలు సేవలు ఆయన గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నాయకులు, అదే విధంగా నియోజకవర్గంలోని మండల నాయకులు పలువురు బిసి సంఘాల నాయకులు,టిడిపి కార్యకర్తలు ఆయనతోపాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన ర్యాలీ




**బిట్రగుంట, మార్చి 20 ప్రభాతవార్త :** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంప్‌లో భాగంగా బుధవారం గౌరవరం గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుడ్డ సంచులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనులకు భోజనం వితరణ చేసిన సంయుక్త సేవా సంస్థ



**కావలి రూరల్, మార్చి 20 ప్రభాతవార్త :** సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణానికి చెందిన స్వర్గీయ గణేశం పుల్లమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా బుధవారం వారి కుమారులు గణేశం అజయ్‌రెడ్డి, గంగిరెడ్డిల సహకారంతో కావలి బుడమగుంట గిరిజన కాలనీలోని గిరిజనులకు భోజనం వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గణేశం అజయ్‌రెడ్డి మాట్లాడుతూ మా తల్లి పులమ్మ జ్ఞాపకార్థం పేదలకు భోజనం వితరణ చేయడం చాలా సంతోషంగా వుందని తెలిపారు. మా తల్లి మా మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా గత రెండు సంవత్సరాలుగా పేదలకు సేవలందిస్తున్నామని తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ దాత గణేశం అజయ్‌రెడ్డి గత రెండు సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా పేదలకు సేవ చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. వారి తల్లి పుల్లమ్మ పేరు మీద నిరుపేదలకు భోజనం వితరణ చేయడం అభినందనీయమన్నారు. పుల్లమ్మ పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పుల్లమ్మ మనుమరాలు గణేశం అర్చనరెడ్డి, షేక్ షఫి, షంషాద్, భాను తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద బ్యాంక్‌లతో సమానంగ ఎపిజిబి సేవలు



**జలదంకి, మార్చ్20, ప్రభాతవార్త:** పెద్ద బ్యాంక్‌లకు ఏమాత్రం తీసిపోకుండా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ అగ్రబాగాన నిలుస్తుందని జనరల్ మేనేజర్ పిఆర్ పడ్‌గేట్‌వర్ పేర్కొన్నారు. జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాళెం బ్రాంచ్‌ను బుదవారం నూతన భవనంలోకి మార్చారు. దీనికి హాజరైన జనరల్‌మేనేజర్ రిబ్బన్‌ను కట్‌చేసి లాంచనంగ ప్రారంభించారు. వేదమంత్రోశ్చర ణలమధ్య పూజారులు ఆయనకు స్వాగతం పలుకగ కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. ఈసందర్భంగ పెద్దసం ఖ్యలో హాజరైన వినియోగ దారులనుద్దేసించి ఆయన మాట్లాడారు. గ్రామీణ బ్యాంక్ డిజిటల్ సౌకర్యాలు కలిగివుండడమే కాక అన్ని రకాల రుణసదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ఎప్పటికప్పుడు ఖాతాదా రులకు అవగాహన కల్పించడంతోపాటు మెరుగైన సేవలందిస్తున్నామని తెలిపారు. డిపాజిట్ ఖాతాదారులు రుణ ఖాతాదారులతో బ్యాంక్ వ్యాపార విస్తరణ దినదినాభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈక్రమంలోనే బ్యాంక్‌ను సువిశాల భవనంలోకి మార్చడం ఎంతో సంతోషదాయకమని తెలియజేశారు. ఖాతాదారులు వినోద్‌కుమార్, మల్లికార్జునరావు, పుల్లయ్యనాయుడులు మాట్లాడుతు బ్యాంక్ సేవలు భేషుగ్గా వున్నాయని అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ టి మోహన్‌రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్‌రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి



**కోవూరు, మార్చి 20 ప్రభాతవార్త :** బీసీ బాలికల వసతి గృహాల్లో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించాలనే ధ్యేయంతో ముందుకు సాగాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి వై. వెంకటయ్య అన్నారు. కోవూరులోని బీసీ బాలికల వసతి గృహ సముదాయంలో బుధవారం ఆయన పదవ తరగతి విద్యార్థినిలతో ప్రత్యేక సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రశ్నాపత్రాన్ని ఇకటికి రెండు సార్లు పూర్తిగా చదివి అందులో బాగా తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానం రాసేలా దృష్టి పెట్టాలన్నారు. కష్టపడి ఎప్పుడూ చదవద్దని, ఇష్టపడి చదివితేనే ఫలితాలు మీ వెంటనే ఉంటాయన్నారు. ఇంటి దగ్గర తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని నూరుశాతం సాధించాలనే తపనతో ముందుకు సాగితే అద్భుత ఫలితాలు సాధించవచ్చున్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం జరిగిన ఇంగ్లీష్ పేపర్‌కు సంబంధించి పలు ప్రశ్నలను విద్యార్థులను అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పూర్తిస్థాయిలో ధైర్యం చెప్పారు.

## నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి గెలు పుకోసం పాపకన్న పూజలు



**రాపూరు, మార్చి20ప్రభాతవార్త :** వెంకటగిరి నియోజకవర్గం వైసిపి అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి విజయం సాధించాలని బుదవారంరాపూరు మండల సినియర్ వైసిపి నేత, మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్న మధుసూధన్ రెడ్డి ప్రముఖ పుణ్యక్షేత్రమైనపెంచలకోనలో పూజలు నిర్వహించారు. కోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్లను పాపకన్న మధుసూధన్ రెడ్డి దర్శించుకోని వచ్చే ఎన్నికలలో మంచి మెజారిటీతోరాంకుమార్ రెడ్డి గెలుపొందడంతో పాటు, తిరిగి రాష్టంలో ముఖ్యమంంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, రెండవ సారిముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టాలని స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. ఈయన వెంట మన్నెం కిశోర్ రెడ్డి, మండల వైసిపి నేతలు బోడ్డు మధుసూధన్ రెడ్డి, దుగ్గిరెడ్డి నారసింహ రెడ్డి తదితరులున్నారు.

## డిగ్రీ కళాశాలలో జిల్లా బీసీ సంక్షేమాధికారి



కోవూరు, మార్చి 20 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లోని వైకేఆర్అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జిల్లా బీసీ సంక్షేమాధికారి వై. వెంకటయ్య డిగ్రీ విద్యార్థులతో పలు విషయాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ కళాశాల దాతల సహకారం ఎంతగానో ఉందని, వాటిని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిగ్రీ తర్వాత ఏమి చేయాలనేది విద్యార్థులే ఎంపిక చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ప్రతి విద్యార్థి కష్టించి చదవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూదన్‌రావు, తదితరులు ఉన్నారు.

## విప్లవాత్మకమైన పథకం కలలకు రెక్కలు



**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం :** ఇంటర్ పూర్తి చేసుకున్న ఆడబిడ్డలకు, తమ లక్ష్యాలను చేరుకునేందుకు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన కలలకు రెక్కలు అనే పథకం ఆడబిడ్డల్లో విద్యలో విప్లవాత్మకమైన మార్పును తీసురానుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు అన్నాడు. బుధవారం నగరంలోని 47వ డివిజనులో శంఖారావం, సూపర్ సిక్స్, కలలకు రెక్కలు తదితర సంక్షేమ పథకాల గురించి, బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో సుబ్బారావు వివరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో నగరాన్ని ఎనలేని అభివృద్ధిని చేశాడన్నాడు. మరో 53రోజుల్లో యువతకు ఉద్యోగాలు ఇచ్చే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, యువత జీవితాల్లో వెలుగులు రానున్నాయన్నాడు. ఆడబిడ్డలు దేశంలో ఎక్కడైనా వారికి నచ్చిన కోర్సుల్లో చేరేందుకు విద్యార్థిని తీసుకునే రుణానికి ప్రభుత్వమే హామీ దారుగా ఉంటుందన్నారు. దీంతో ఆడబిడ్డలు చదువుల్లో ఉన్నత శిఖరాలను చేరుకోనున్నారని ఆయన ఆనందాన్ని వ్యక్తంచేశాడు. తీసుకున్న రుణంపై కోర్సు కాలానికి వడ్డీని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పాడు. ఇప్పటికే కలలకు రెక్కలు రిజిస్ట్రేషన్లు, విద్యార్థినులు, మహిళల నుంచి భారీ స్పందన వస్తోందన్నాడు. మీ పేరు నమోదు చేసుకోవాలనుకుంటే హెచ్‌టీటీపీఎస్;కెఏఎల్ఏకెయుఆర్ఈకెకెఏఎల్‌యు.సీఒఎం/ అనే వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపాడు. రానున్న ఎన్నికల్లో వేమిరెడ్డిని ఎంపీగా, నగర ఎమ్మెల్యేగా నారాయణని గెలిపించాలి ఆయన అభ్యర్థించాడు. ఈ కార్యక్రమంలో ఆ డివిజను ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్‌కుమార్, చెంగయ్య, అబ్దుల్ రెహమాన్, కేసీ భాస్కర్, సిద్ధ కళాచారి, సీమకుర్తి వెంకటేశ్వర్లు, సుధా, పద్మ, సునీత, మురళి, జశ్వంత్, జ్ఞానేంద్ర, ఈశ్వర్, సాయికృష్ణ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన చెన్నూరు నేతలు




**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం :** రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సమక్షంలో చెన్నూరుకు చెందిన పలువురు ప్రధాన నేతలు, బుధవారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వేమిరెడ్డి నివాసంలో టీడీపీలో చేరారు. వీపిఆర్, పాశం సునీల్‌ని గజమాలతో సన్మానించాడు. అనంతరం వేమిరెడ్డి, నేతలు యల్లసిరి శ్రీనివాసులురెడ్డి, రవీంద్రరెడ్డి, అల్లూరు కరుణాకర్‌రెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ముప్పాల సుధాకర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, యదనపర్తి జనార్ధన్‌రెడ్డి, కందలి దశరధరామిరెడ్డి, మురళీరెడ్డి, శేషిరెడ్డి, రహంతుల్లా, రామ్మోహన్, శ్రీధర్‌రెడ్డిలకి టీడీపీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వేమిరెడ్డిని ఎంపీగా, పాశం సునీల్‌ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు.

## నూతన టెక్నాలజీపై దబుష్టి సారించాలి



**కోవూరు, మార్చి 20 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పద్ధతులపై మరింత అవగాహన చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెజ సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సీఎస్ఈ విభాగం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వాల్యు యాడెడ్ కోర్సులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను మరింత వెలికి తీసేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను తమ కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా కోర్సులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రోగ్రామింగ్ ఇన్ సీప్లస్‌ప్లస్ వంటి కోర్సులతో భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఆర్. రజని తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా ఎం. నాగేంద్ర, కన్వీనర్‌గా డాక్టర్ ఆర్. రజని సమన్వయకర్తగా ఎం. శివనాగమణి వ్యవహరించారు.

## మేలుజాతి పశువుల ఉత్పత్తిపై అవగాహన



**కోవూరు, మార్చి 20 ప్రభాతవార్త :** పాడి రైతుల్లో మేలుజాతి పశువుల ఉత్పత్తిపై మరింత అవగాహన కల్పించేలా పశు సంవర్ధక శాఖ సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పశు సంవర్ధక శాఖ సహాయకులకు ఈ కేంద్రానికి వచ్చే పశువులకు , ఎద్దులకు ఏ విధమైన చికిత్స చేయాలి.. వ్యాధులను ఏ విధంగా గుర్తించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ శిక్షణలో చెప్పే అంశాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవడమే కాకుండా వాటిని వారి వారి పరిధిలో ఉన్న గ్రామాల్లో అమలు పరిచేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పరిధిలోని పశు సహాయకులు ఉన్నారు.

## రాజేశ్వరికి తోపుడు బండిని అందజేసిన అబైడింగ్ సంస్థ




కావలి రూరల్, మార్చి 20 ప్రభాతవార్త : కావలి ముసునూరుకు చెందిన రాజేశ్వరికి బుదవారం అబైడింగ్ ట్రస్ట్ సహాయ సహకారంతో కావలి సార్డ్స్ ఆధ్వర్యంలో నూతనంగా తయారు చేయబడిన తోపుడు బండిని ఉచితంగా అబైడింగ్ ట్రస్ట్ ఫౌండర్ యం.టైటస్ నిర్మల్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా యం.టైటస్ నిర్మల్‌కుమార్ మాట్లాడుతూ రాజేశ్వరి గత నాలుగు సంవత్సరాలుగా ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతుందన్నారు. తన తల్లిదండ్రులు కూడా ఎయిడ్స్ వల్ల మృతి చెందడం జరిగిందన్నారు. ఈమెకు ఎటువంటి జీవనాధారం లేకుండా ఒక చిన్న ఇంట్లో ఒంటరిగా వుంటుందన్నారు. ఆమె సొంతంగా తన కాళ్ళ మీద తాను ధైర్యంగా సమాజంలో బ్రతకడానికి తోపుడు బండిని ఇచ్చి సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సార్డ్స్ కావలి ప్రాజెక్టు మేనేజర్ జె.రూత్‌బెనోమి, క్రాంతికుమార్, సార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## 29వ వార్డులో వైసిపి నుండి టిడిపిలో చేరిన పలువురు నేతలు

**కావలి, మార్చి 20 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని 29వ వార్డు మాజీ వైసిపి కౌన్సిలర్ సురే మదన్‌మోహన్‌రెడ్డి వైసిపి పార్టీని వీడి బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మదన్‌మోహన్‌రెడ్డితో పాటు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ప్రముఖ వాస్తు, హోమియో వైద్యులు, రెడ్డి సంక్షేమ సంఘం బాధ్యులు పట్టణ ప్రముఖులు డాక్టర్ వింతా కృష్ణారెడ్డి, శారద తదితర కీలక నేతలు టిడిపిలో చేరారు. కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో కావలి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి టిడిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సముచిత స్థానం కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కీలక నేతలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడంతో ఆ వార్డులో వైసిపికి గట్టి షాక్ తగిలిందని కావ్య ఆనందం వ్యక్తం చేశారు. వారంతా కలిసి కావ్యను దుశ్శాలువతో, పూలబొకేతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేగా తప్పక విజయం సాధిస్తావని, తామంతా కష్టపడి పనిచేస్తామని కావ్యకు హామీ ఇచ్చారు. మెట్టుకూరు చిరంజీవిరెడ్డి సోదరుడు అమరజీవిరెడ్డి టిడిపిలో చేరిక. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి సోదరుడు మెట్టుకూరు అమరజీవిరెడ్డి వైసిపికి గుడ్‌బై చెప్పి టిడిపిలో చేరారు. మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్‌గా పనిచేసిన అమరజీవిరెడ్డిని టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పార్టీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని కావ్య హామీ ఇచ్చారు.

## ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు





**బుచ్చి మార్చి 20 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీం సోదరులకు డాక్టర్ చీదరాల చెన్నయ్య ఇఫ్తార్ విందు ఇచ్చారు. కొత్తబస్టాండ్ సెంటర్‌లోని మసీద్‌లో, ఆష్, మిక్స్డ్ ఫ్రూట్స్ తదితర ఆహార పదార్థాలను ఆయన విందు ఇచ్చారు. ముస్లీం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నయ్య మాట్లాడుతు రంజాన్ మాసం ముస్లీంలకు ఎంతో పవిత్రమైనదని ఆయన తెలిపారు. ఈ సమయంలో వారికి ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కెనరాబ్యాంకు మేనేజర్ మేసన్ హాజవలి, జి.వి .రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం



**కావలి, మార్చి 20 ప్రభాతవార్త :** స్వయం ఉపాధి కోరుతున్న మహిళలకు ఉచితంగా కుట్టుశిక్షణను నేర్పిస్తున్నట్లు కావలి శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు పొన్నగంటి మాధవి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడారు. గత ఆరు సంవత్సరాలుగా కావలి పట్టణంలో మహిళలకు విజయవంతంగా టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు దాదాపు వెయ్యి మందికిపైగా అర్హులైన మధ్యతరగతి మహిళలకు ఉచిత కుట్టు శిక్షణలో శిక్షణ ఇవ్వడంతో పాటు 500 మందికి ఉచితంగా కుట్టు మిషన్లు కూడా అందజేయడం జరిగిందన్నారు. కావలి పట్టణ సంకులవారితోట ప్రాంతంలో మే నెలలో కాంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసక్తి కల్గిన మహిళలు శిక్షణ కోసం తనను సంప్రదించాలని ఈ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి తెలిపారు.

## టిడిపిలో చేరిన ప్రముఖ నేత వెంకటాచలం ముదిరాజ్



**కావలి, మార్చి 20 ప్రభాతవార్త :** అఖిలభారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు, కావలి పాతవూరు నివాసి గూడల వెంకటాచలం ముదిరాజ్ బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పార్టీకి కండువ కప్పి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకటాచలం మాట్లాడారు. రాష్ట్రంలో ఈ వైసిపి జగన్‌రెడ్డి పాలనలో ముదిరాజ్‌లకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ముదిరాజ్‌ల సంక్షేమం కోసం టిడిపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. కావలి టిడిపి పార్టీ బలోపేతానికి, విజయవంతానికి, కావ్య గెలుపుకు అహర్నిశలు పాటుపడతానని ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు బందోబస్తు నడుమ పదో తరగతి పరీక్షలు



**ఉలవపాడు, మార్చి 20, ప్రభాతవార్త :** పదో తరగతి పరీక్షలు కట్టుదిట్టమైన బందోబస్తు నడుమ నిర్వహిస్తున్నారు. ఉలవపాడు మండలంలో ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఎస్సై బాజిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఉంటున్నారు. ఉలవపాడు మండలం రామాయపట్నం హైస్కూల్, చాకిచర్ల హైస్కూల్లో మరియు మండల కేంద్రమైన ఉలవపాడులోని జూనియర్ కాలేజీ, గవర్నమెంట్ హైస్కూల్, శ్రీ సాయి హైస్కూల్ సెంటర్లో పరీక్షలు రాస్తుండగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అన్ని వర్గాలకు సంక్షేమపథకాలు ఇచ్చిన ఘనత జగనన్నదే



**బుచ్చి మార్చి 20 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని ఖాజానగర్‌లో 6 వవార్డు కౌన్సిలర్ రహమత్‌బాషా,7 వవార్డు కౌన్సిలర్ షేక్.షకిలా బేగం, కో ఆప్షన్‌మెంబర్ ఇర్షాద్, కో ఆప్షన్ మెంబర్ షేక్.దస్తగిరి,డాక్టర్ అల్లాబక్షు, బాబు తదితరులు ఖాజానగర్‌లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపథకాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా 7వవార్డు కౌన్సిలర్లు షకిలాబేగం,6 వవార్డు కౌన్సిలర్ రహమత్‌భాషా మాట్లాడుతు కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్డ్డి నాయకత్వంలో పూర్తి స్థాయిలో అబివృద్ధి చెందిందని అన్నారు. మరోసారి ఆయనను గెలిపించుకుంటే నియోజకవర్గం అన్ని విధాలా అబివృద్ధి చెందుతుందని అన్నారు.ఆయనతోపాటు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డిని కూడా గెలిపించుకుంటే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో మైనార్టీనాయకులు బషీర్, బాబు, సద్దాం, జమీర్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శేషవాహనోత్సవం



**బుచ్చి మార్చి 20 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో జరుగుతున్న బ్రహ్మో త్సవాలలో భా గంగా ఉదయం ధ్వజారోహణం అత్యంత భక్తి శ్ర ద్దల నడుమ నిర్వహించారు. ముక్కోటి దేవ తలను ఆహ్వానిస్తు ధ్వజారోహణం చేశారు. భక్తులకు కొడిముద్దు ప్రసాదంగా అందించా రు.రాత్రికి శేషవా హనోత్స వం అత్యంత వైభవం గా నిర్వహించారు.శ్రీరుక్మిణి సత్యభామా సమే త శ్రీవేణుగోపాలస్వామి వారు శేషవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దివంగత సూరా శేషారెడ్డి భార్య సూరా ప్రమీలమ్మ వ్యవహారించారు.కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు.

## కొండబిట్రగుంట తిరునాళ్ళకు 30 ప్రత్యేక బస్సులు



**కావలి, మార్చి 20 ప్రభాతవార్త :** కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు 30 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. బుధవారం డిపో మేనేజర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శుక్ర,శని,ఆదివారాలలో 30 ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. భక్తులకు విశేషమైన నాణ్యమైన సేవలందించి వారి మన్ననలు పొందాలన్నదే ఆర్టీసీ ధ్యేయమన్నారు. కావలి, ముంగమూరు తోటలు, అల్లూరు, కొండబిట్రగుంట రైల్వే గేటు వద్ద ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి వాలంటీర్లు, మెకానికల్ సిబ్బందితో పాటు ఆర్టీసీ సెక్యూరిటీ కానిస్టేబుళ్ల ప్రయాణికులకు, భక్తులకు సహకరించేందుకు అందుబాటులో వుంటారన్నారు. ఈ శిబిరాలలో భక్తులకు తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆ మూడు రోజులు 24 గంటల పాటు బస్సులు నడుపుతామన్నారు. ఎలాంటి సౌకర్యం కలగకుండా వ్యవహరించాలని, భక్తులు రోడ్డు దాటే సమయంలో వాలంటీర్లు ఎలాంటి ప్రమాదం జరగకుండా సహకరించాలని తెలిపారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి తమవంతు పాత్ర పోషించాలని సిబ్బందిని కోరారు. సౌకర్యవంతమైన, సురక్షితమైన సేవలందించేందుకు తమ సిబ్బంది సిద్దంగా వున్నారన్నారు. కొండబిట్రగుంట తిరునాళ్ళకు వచ్చే భక్తులు ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని, అక్రమ వాహనాలలో ప్రయాణాన్ని నివారించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) వి.ఆర్.బాబు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) ఎస్.కె.ఖాజామొహిద్దీన్, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డాకారపు రవిప్రకాష్, సూపర్‌వైజర్లు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపుకు కృషి



**వరికుంటపాడు,మార్చి 20,ప్రభాతవార్త :** బీజేపి,టీడీపీ,జనసేనా పార్టీ ల ఉమ్మడి ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ను గెలుపు కోసం బీజేపి శ్రేణులు కృషి చేస్తారనీ బీజేపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సెంటర్ లో బీజేపి మండల పార్టీ అధ్యక్షుడు యేనుగు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల పార్టీ నూతన కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఎన్డీఏ కూటమీ విజయం సాధిస్తుందన్నారు.కేంద్రంలో 400 సీట్లతో బీజేపి అధికారం సాధిస్తుందని తెలిపారు.అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వస్తుందని తెలిపారు.అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని,వైకాపా ప్రభుత్వం చేసిన అవకతవకల వలన రాజధాని ఎక్కడో తెలియని పరిస్థితి నెలకొందని,రాష్ట్రం అగోమ్యగోచరంగా తయారైందనీ,అప్పులు పాలు చేసిన ఈ ప్రభుత్వం గద్దెను దిగాలని,జగన్ మోహన్‌రెడ్డి కి ప్రజలు గుణపాటం చేస్తారనీ అన్నారు.ఉదయగిరి నియోజకవర్గంలో బీజేపి ప్రతి కార్యకర్త కాకర్ల సురేష్ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమములో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వంశీరెడ్డి,నేతలు మూలె బాలకృష్ణారెడ్డి,మేకపాటి మాల్యాద్రినాయుడు,చింతలచెరువు వెంకటాద్రి,బొడ్డు శివారెడ్డి,చుండి హరిగోపాల్‌రెడ్డి,దేగా మధు,మాలేపాటి మల్లికార్జున.మూలె మాధవ్‌రెడ్డి,మురళీధర్‌రెడ్డి,షాజహాన్,రాజశేఖర్‌రెడ్డి,వెంకటస్వామి నాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకుడు దమ్ము పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి



**కోవూరు, మార్చి 20 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్దులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన అన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం పూర్తిస్థాయిలో గర్భవతులు, బాలింతలు ఉపయోగించుకోవడమే కాకుండా ఆకుకూరలు, పాలు, గుడ్లు తదితర వాటిపై దృష్టి పెట్టి వాటిని సమపాళ్లలో తీసుకోవాలన్నారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో తయారు చేసే పౌష్టికాహారాన్ని కూడా వారు ఉపయోగించుకోవాలన్నారు. పిల్లలకు బయట దొరికే జంక్ ఫుడ్స్ కాకుండా ఇంట్లో తయారు చేసే ఆహార పదార్థాలను వారికి అందించాలన్నారు. ముఖ్యంగా పౌష్టికాహారం ఆరోగ్యానికి చేసే మేలును పూర్తిగా వివరించి గర్భవతులు, బాలింతల్లో అవాహన కల్పించేందుకే ఈ పక్షోతనసవాలను నిర్వహిస్తున్నామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అంగన్‌వాడీ కేంద్రాలఅందిస్తున్న పౌష్టికాహారంతో పాటు స్థానికంగా లభించే ఆకుకూరలు, పాలు, గుడ్లు, తదితర పోషకాహారాలపై వారు అవగాహన చేసుకోవాలన్నారు.అదేవిధంగా చిరుధాన్యాల పట్ల కూడా వారు పూర్థిస్థాయిలో అవగాహన చేసుకుని తినడం వలన వారిలో పౌష్టికాహార పాళ్లు ఘననీయంగా పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో లభించే ఆకుకూరలు, ఇతర పౌష్టికాహారాల డిస్‌ప్లేను కేంద్రంలో ఏర్పాటు చేశారు అ. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో అరుణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## టీడీపీలో చేరిన చెన్నూరు నేతలు



**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం :** రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సమక్షంలో చెన్నూరుకు చెందిన పలువురు ప్రధాన నేతలు, బుధవారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వేమిరెడ్డి నివాసంలో టీడీపీలో చేరారు. వీపిఆర్, పాశం సునీల్‌ని గజమాలతో సన్మానించాడు. అనంతరం వేమిరెడ్డి, నేతలు యల్లసిరి శ్రీనివాసులురెడ్డి, రవీంద్రరెడ్డి, అల్లూరు కరుణాకర్‌రెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ముప్పాల సుధాకర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, యదనపర్తి జనార్ధన్‌రెడ్డి, కందలి దశరధరామిరెడ్డి, మురళీరెడ్డి, శేషిరెడ్డి, రహంతుల్లా, రామ్మోహన్, శ్రీధర్‌రెడ్డిలకి టీడీపీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వేమిరెడ్డిని ఎంపీగా, పాశం సునీల్‌ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు.

## మరో 43వేల ఇళ్ళు ఇస్తా



**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం :** టీడీపీ అధికారంలోకి రాగానే గతంలో నిర్మించి ఉన్న ఇళ్ళనే కాక, మరో 43వేల ఇళ్లను కొత్తగా నిర్మించి ఇస్తానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ తెలిపాడు. బుధవారం నగరంలోని 42వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, నగర ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని కోరాడు. రోడ్డుపైన చెత్త దిబ్బలను ఆయన సందర్శించాడు. ఇలా రోడ్డుపైన చెత్తను వదిలి వేయడం సరికాదని ప్రభుత్వ తీరుపై మండిపడ్డాడు. ఈ డివిజనులో డ్రైనేజీ సమస్య ఉందని దీంతో ఇక్కడ స్థానికులు రోగాల బారినపడుతున్నాడన్నాడు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌ని తీసుకొచ్చామని ఆయన గుర్తుచేశాడు. అది 90శాతం పూర్తి అయిందని, మిగిలిన 10శాతం ఈ వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేదని ఆయన ఆరోపించాడు. మురుగు కాలువల్లో చెత్తను శుభ్రం చేయడం, వాటిని రోడ్డు మీదే వదిలేయడం దారుణమన్నాడు. వీటి బారి నుంచి బయట పడాలంటే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిచేయాలన్నాడు. మూడు నెలల తరువాత దోమరహిత నగరంగా నగరాన్ని తీర్చిదిద్దే బాధ్యత నాదేనన్నాడు.

## వైభవంగా కోదండరాముని శాంతి కళ్యాణం

**కోవూరు, మార్చి 20 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో బుధవారం మహా కుంభాభిషేక , మహాసంప్రోక్షణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. సంభాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో బుధవారం రాత్రి స్వామివారి శాంతి కళ్యాణం కార్యక్రమాన్ని కడుకమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు విజయరాఘవాచార్యులు సీతారాముల కళ్యాణాన్ని కనులారా గాంచినా, చెవులారా విన్నా మంచి జరుగుతుందని భక్తులకు వివరించారు.వంశ పారంపర్య ధర్మకర్తలు కాటంరెడ్డి అనీషమ్మ, నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి, అన్నపూర్ణమ్మ దంపతులు పాల్గొన్నారు ఈ కళ్యాణ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు.

## టీడీపీలో చేరిన ఉప్పుటూరు సర్పంచ్



**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పుటూరు పంచాయతీ సర్పంచ్ అంబటి వెంకటసుబ్బారెడ్డి, మంగళవారం నగరంలోని కేవిఆర్ పెట్రోలు బంకు సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాడు. ఆయనతోపాటు ఆ పంచాయతీ ఉప సర్పంచ్ బెల్లంకొండ వెంకటరత్నం, నలుగురు వార్డ్ సభ్యులు, ఏఎంసీ డైరెక్టర్ సుధీర్‌రెడ్డిలు వైసీపీకి రాజీనామా చేసి పసుపు తీర్ధం పుచ్చుకున్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో చరిత్ర సృష్టించే మెజార్టీతో రూరల్ నియోజకవర్గం టీడీపీ కూటమి గెలవబోతోందన్నాడు. ఈ కార్యక్రమంలో వెడిచర్ల వెంకటేశ్వర్లు యాదవ్, రాపూరు పెంచలయ్య, వెంటకకృష్ణయ్య, అచ్చి రమణయ్య, అంబటి శ్రీనివాసులురెడ్డి, ఆర్ హరిబాబు, గుంజి రాధయ్య, విజయ్‌కుమార్, రవీంద్ర, చల్లా కిష్టయ్య, నారాయణ, సురేష్, పుల్లారెడ్డి, తిరుమలేష్, చంద్ర, మురళి, రఘురామయ్య, పెంచలయ్య, బెల్లంకొండ మురళి తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్‌లో అరుదైన గుండె ఆపరేషన్



**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం :** తమ ఆసుపత్రిలో ఒ రోగికి అత్యంత క్లిష్టమైన గుండె ఆపరేషన్ విజయవంతంగా చేసి, ప్రాణాలను కాపాడామని మెడికవర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ కార్డియాలజిస్ట్ సంజీవ్‌సురేష్ తెలిపాడు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం ఆసుపత్రిలో విలేఖరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కడప జిల్లాకి చెందిన 52ఏళ్ళ పుల్లారెడ్డి గుండె మంట, ఆయాసంతో అక్కడ స్థానిక ఆసుపత్రి వైద్యులను సంప్రదించాడన్నారు. యాంజీయోగ్రామ్ చేయించగా గుండెకు రక్తాన్ని సరఫరా చేసే నాళాలు ఎడమ వైపుకి 95శాతం, కుడి వైపు నూరు శాతం మూసుకుపోయాయని నిర్ధారించారన్నారు. కడపలో ఎమర్జెన్సీ వైద్యం అందుబాటులో లేకపోవడంతో నెల్లూరులోని మెడికవర్ ఆసుపత్రికి తీసుకొచ్చామన్నారు. తాము పరీక్షించగా గుండెకు రెండు వైపులా రక్తాన్ని సరఫరా చేసే నాళాలు దాదాపు మూసుకుపోవడంతో అత్యవసర బైపాస్ సర్జరీ అవసరం అయిందన్నారు. ఎంతో రిస్కుతో కూడినప్పటికి ఈ కేసుని ఛాలెంజ్‌గా తీసుకుని గుండెకు బైపాస్ సర్జరీ విజయవంతంగా చేశామన్నారు. ఐదురోజుల్లోనే పుల్లారెడ్డి పూర్తిగా కోలుకుని ప్రస్తుతం డిశ్చార్జ్ అయ్యాడన్నారు. మెడికవర్‌లో ఉన్న అత్యాధునిక వైద్య పరికరాలు, నైపుణ్యం గల వైద్యులు అందుబాటులో ఉండడంతోనే ఆపరేషన్‌ని విజయవంతం చేశామని తెలిపారు.

## ప్రశాంతిరెడ్డిని కలిసిన కాపు సంక్షమ సేన



**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు జిల్లా కాపు సంక్షేమ సేన నాయకులు, కోవూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని, నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆ సేన అధ్యక్షుడు డాక్టర్ సుధామాధవ్ శాలువా కప్పి, పూలబొక్కేలను అందచేసి సన్మానించారు. కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా ప్రశాంతిరెడ్డిని తప్పనిసరిగా గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వెంగలశెట్టి కళ్యాణి, సుసర్ల హరి, దామా భాను తదితరులు పాల్గొన్నారు.

## రత్నం మరణం బాధాకరం

**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం :** విద్యా రత్న కేవి రత్నం మరణం బాధాకరమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. ఎన్నో వేలమంది విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లుగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి రత్నం అన్నాడు. చదువుకోలేని పిల్లలకు సైతం ఉచితంగా చదువు చెప్పి, వారిని ప్రయోజకులను చేసిన ఘనుడని కొనియాడాడు. ఆయన అకాల మరణం విద్యా రంగానికి, పేద విద్యార్థులకు తీరని లోటన్నాడు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నానని ఆయన ఆ ప్రకటనలో తెలిపాడు.

## రత్నం భౌతికకాయానికి నివాళులర్పించిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు,మార్చి 20 ప్రభాతవార్త-విద్య :** రత్నం విద్యాసంస్థల అధినేత కేవి రత్నం భౌతిక దేహానికి రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి కోవూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు, నగరంలోని హరనాథపురంలో ఉన్న రత్నం నివాసంలో ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితోపాటు డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్‌యాదవ్, కేతంరెడ్డి వినోద్‌రెడ్డిలు ఉన్నారు.

## వైభవంగా కోదండరాముని కుంభాభిషేక మహా సంప్రోక్షణ





**కోవూరు, మార్చి 20 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో బుధవారం మహా కుంభాభిషేక , మహాసంప్రోక్షణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ మహోత్సవాలను పురస్కరించుకుని ప్రాత:కాలమునే హోమాలు , మహా కుంభప్రోక్షణ తదితర కార్యక్రమాలను రుత్వికులు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బలి పీఠల ఊరేగింపులో వంశ పారంపర్య ధర్మకర్తలు కాటంరెడ్డి అనీషమ్మ, నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి, అన్నపూర్ణమ్మ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహి ంచిన మహా పూర్ణాహుతి కార్య క్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘణంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, బుర్లా సురేష్‌కుమార్‌రెడ్డి, అధిక సంఖ్యలో జిల్లా నలుమూలల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి




**కోవూరు, మార్చి 20 ప్రభాతవార్త :** కోవూరు నియోజ.కవర్గంలో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేసేలా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోవూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. స్థానిక ఈఆర్‌వో కార్యాలయంలో బుధవారం ఆయన ఫ్లయింగ్ స్క్వాడ్, సి-విజిల్ , తదితర ఎన్నికల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఇచ్చిన సూచనలను ప్రతి విధులు నిర్వహించే అధికారి తప్పక అవగాహన చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల కోడ్ అమలు వచ్చిన నేపథ్యంలో దానికి అనుగుణంగా చేపట్టాల్సిన విధులు, బాధ్యతలపై వారు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించిన తహసీల్దార్లు, తదితరులు ఉన్నారు.

## ప్రశాంతిరెడ్డిని కలిసిన జనసేన నేతలు



**నెల్లూరు మార్చి 20, ప్రభాతవార్త-వైద్యం :** బుచ్చిరెడ్డిపాళెం మండలం జనసేన నాయకులు బుధవారం టిడిపి ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డిని కలిశారు.ఆమెకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. టిడిపి , జనసేన నాయకులు,కార్యకర్తలు పూర్తి స్థాయిలోవిజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.జిల్లా పవన్ కళ్యాణ్ ప్రెసిడెంట్ గుడి హరిరెడ్డి,జనసేన మండల అధ్యక్షులు దేపూరు మాదవ్ ఆద్వర్యంలో ప్రశాంతిరెడ్డిని కలిశారు.ఈకార్యక్రమంలో జేనసేన కమీటి సభ్యులు మండల ఉపాధ్యాక్షులు శ్రీను,సాయి,సురేష్, అభి,నాయక్, సురేంద్ర, మురళీ,సత్తి, కృష్ణసాయి, జనసేన పార్టీ కమీటి సభ్యులు పాల్గోన్నారు.

## ఈతముక్కల కౌసల్యమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, మార్చి 20 ప్రభాతవార్త :** కావలి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, వైసిపి నేత ఈతముక్కల బాలమురళీరెడ్డి తల్లి కౌసల్యమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం కావలి పుల్లారెడ్డినగర్‌లో జరిగిన కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటం వద్ద పూలు వుంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని రైస్ మిల్లుల యజమానులు, వైసిపి నేతలు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు.